క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నూర్‌రూరల్: మండలంలోని కొమ్మెర గ్రామంలోని 33కేవీ విద్యుత్ లైన్, సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కారణాలల వలన శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొమ్మెర ట్రాన్స్‌కో ఏఈ కేశెట్టి శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

దివాకరన్న పెరుగన్నం ప్రారంభం



ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో గురువారం నడిపెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దివాకరన్న పెరుగన్నం కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ నడిపెల్లి విజిత్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, గాదె సత్యం, జూపాక సుధీర్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంపై ఫిర్యాదు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 29వ వార్డు హైటెక్‌సిటీ కాలనీ ఎంట్రన్స్ నుంచి ఏసియన్ టవర్స్ రోడ్డు చివరి వరకు రోడ్డు వేశారని హైటెక్‌సిటీ కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సురభి రవికుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

రామకృష్ణాపూర్: క్యాతనపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన నిరుపేదలకే కేటాయించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాజ రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అధికారులు రూపొందించిన అర్హుల జాబితాలో అనర్హులే ఎక్కువగా ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే వివేక్ ఎన్నికల హామీ మేరకు చెన్నూర్ నియోజకవర్గంలో ఫ్యాక్టరీ పెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు సుదర్శన్‌గౌడ్, బడికల సంపత్, రామిడికుమార్ పాల్గొన్నారు.

కండక్టర్ నిజాయతీ

మంచిర్యాలఅర్బన్: బస్సులో ప్రయాణికురాలు మరిచిపోయిన బ్యాగును తిరిగి అప్పగించి ఆర్టీసీ కండక్టర్ భీమేశ్వరావు తన నిజాయతీ చాటుకున్నాడు. గురువారం తెల్లవారు జామున మంచిర్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్‌కు బయలుదేరింది. మార్గ మధ్యంలోనే గోదావరిఖని బస్టాండ్ వద్ద ప్రయాణికురాలు నడిపెల్లి రమాదేవి బ్యాగు మరిచిపోయి దిగివెళ్లి పోయింది. కండక్టర్ భీమేశ్వరావు గుర్తించి ప్రయాణికుల సమక్షంలో రమాదేవికి అందజేశారు. కండక్టర్‌ను ప్రయాణికులు ప్రశంసించారు.

బీజేపీ జెండా ఎగురవేస్తాం

కాసిపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ముత్యంపల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జాతి జనగణనతో పాటు కులగణన చేయనున్నట్లు కేంద్రం ప్రకటించినందున మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యకర్తలు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. సమావేశంలో నాయకులు సూరం సంపత్ కుమార్, అమురాజుల శ్రీదేవి, సుధీర్ గౌడ్, నల్లుల సంగీత, దేవునూరి సంతోష్ కుమార్, పెద్దపల్లి శంకర్ పాల్గొన్నారు.

'మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి'

చెన్నూర్: చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాలను తొలగించి డంపింగ్ యార్డులో వేసిన మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ సంఘం నాయకులు తగరం చిరంజీవి, రెవెల్లి మహేశ్‌లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో మాట్లాడారు. ఈ విషయమై కమిషనర్‌ను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు దుర్గ ప్రసాద్, కొప్పుల రవీందర్, తగరం అశోక్, బానయ్య, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి: నినాదాలు చేస్తున్న సీపీఐ శ్రేణులు



హాజీపూర్‌లో..



కాసిపేట: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



మందమర్రిరూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా మే డే

జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్మిక సంఘాలు, వివిధ సంఘాల నాయకులు ఎర్రజెండా ఎగురవేసి వందనం చేశారు. చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం రక్తం చిందించిన అమరులను తలుచుకుంటూ.. వారికి నివాళులర్పించారు. కార్మికుల వ్యతిరేఖ విధానాలపై నినాదాలు చేశారు. బొగ్గు గనులపై, కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద జెండా ఎగరవేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



జన్నారం: జెండా ఎగురవేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



భీమారంలో..



నస్పూర్: మాట్లాడుతున్న కలవేణ శంకర్



పాతమంచిర్యాల: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సంఘం నాయకులు



మంచిర్యాలటౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు



తాండూర్: జెండా ఎగరవేస్తున్న సీఐటీయూ నాయకులు



చెన్నూర్: జెండా ఎగరవేస్తున్న హమాలీ సంఘం నాయకులు



నెన్నెలలో..



కాసిపేట గనిపై..



మంచిర్యాలఅర్బన్: నినాదాలు చేస్తున్న నాయకులు



శ్రీరాంపూర్: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



రామకృష్ణాపూర్: ఆర్‌కేపీలో..



దండేపల్లిలో..



చెన్నూర్: సీపీఐ కార్యాలయం ఎదుట..



శ్రీరాంపూర్: పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



లక్సెట్టిపేట: జెండా ఎగురవేస్తున్న హమాలీలు



కోటపల్లి: శెట్‌పల్లిలో..



వేమనపల్లి: నినాదాలు చేస్తున్న కార్మికులు

బంద్ విజయవంతం చేయండి

మంచిర్యాలటౌన్: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఈనెల 3న శనివారం మంచిర్యాల పట్టణ బంద్‌ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం మాట్లాడారు. బంద్‌లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తూముల నరేశ్, తాళ్ల సంపత్ రెడ్డి, సురిమిల్ల వేణు, పూదరి తిరుపతి, మునిందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అకాల వర్షం.. అపార నష్టం

చెన్నూర్‌రూరల్: మండలంలో బుధవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు మామిడికాయలు నేలరాలాయి. సుద్దాల, లంబడిపల్లి, కన్నెపల్లి, సంకారం, బుద్ధారం, కొమ్మెర, అంగ్రాజ్‌పల్లి, కిష్టంపేట, లింగంపల్లి గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వాతావరణ మార్పులు, గాలి దుమారాలతో నష్ట పోతున్నామని మామిడి రైతులు వాపోతున్నారు.

భీమారం: మండలంలోని దాంపూర్ పరిధిలో బుధవారం రాత్రి అకాల వర్షానికి మామిడి, వరి పంటలు దెబ్బతిన్నాయి. రేకులతో నిర్మించిన ఇంటిపై కప్పు కొట్టుకుపోయింది. మామిడికాయలు నేల రాలాయి. దాదాపు 300 ఎకరాల్లో మామిడికి నష్టం వాటిల్లింది. భీమారం, ఆర్కెపల్లి, పోతన్‌పల్లిలో మామిడి, వరి పంటలకు నష్టం వాటిల్లింది. అధికారులు సర్వే చేసి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.



నేలకొరిగిన వరి పంట

భీమారంలో 700 ఎకరాల్లో నష్టం..

భీమారం మండలంలోని ఆయా గ్రామాల్లో అకాల వర్షానికి 700 ఎకరాల్లో మామిడి పంటకి నష్టం వాటిల్లింది. గురువారం హార్టికల్చర్ అధికారి కల్యాణి, అగ్రికల్చర్ అధికారి సుధాకర్‌లు దాంపూర్, ధర్మారం, బూర్గుపల్లి, భీమారం గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా గోవింద రాజ సహిత శ్రీనివాస కల్యాణం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గుడిపేట పోలీస్ బెటాలియన్ ఎదురుగా ఉన్న గోవింద క్షేత్రంలో గురువారం చతుర్దశ వార్షిక మహోత్సవాల్లో భాగంగా యాగశాలలో శత్రుభాధ నివారణ, రుణబాధల నివారణ, సంపూర్ణ ఆరోగ్యం కోసం సుదర్శన నారసింహ యిష్టి యజ్ఞాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో అర్చకులు నరసింహస్వామి, ప్రమోద్ రామానుజ దాసన్ ఆధ్వర్యంలో భూవరాహ గోవింద రాజ సహిత శ్రీనివాసుడి కల్యాణాన్ని నిర్వహించారు. గోవిందక్షేత్ర ఆలయ దాసవాహిని అధ్యక్షుడు, బెటాలియన్ కమాండెంట్ దంపతులు పద్మ–వెంకటరాములు, కమిటీ సభ్యుల దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.



కల్యాణంలో పాల్గొన్న కమాండెంట్ దంపతులు

'నష్టపోయిన రైతులను ఆదుకోవాలి'

నెన్నెల: అకాల వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ డిమాండ్ చేశారు. మండలంలోని గుండ్లసోమారం, నార్వాయిపేట, చిత్తాపూర్ గ్రామాల్లో బుధవారం రాత్రి కురిసిన వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను, ఇళ్లను ఆర్డీవో హరికృష్ణతో కలిసి గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రైతులకు ఎకరాకు రూ.2 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్, శైలేందర్‌సింగ్, గోవర్ధన్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

జడ్జిలకు సన్మానం

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు ఇటీవల బదిలీపై వచ్చిన సీనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్‌లను బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, ఏజీపీ వేల్పుల సత్యం, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉచిత రక్త పరీక్షలు

కోటపల్లి: మే డే సందర్భంగా కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో పాటు మల్టీపర్పస్ వర్కర్లకు ఉచిత రక్త పరీక్షల కార్యక్రమాన్ని ఎంపీడీవో లక్ష్మయ్య ప్రారంభించారు. కార్యాలయ సిబ్బందితో పాటు గ్రామపంచాయితీ కార్మికులకు ఉచిత రక్త పరీక్షలు చేశారు. ఎంపీవో అక్తర్, డీఎల్‌టీ మాధురి, ఎంఎస్‌ఏ సంపత్, సూపరింటెండెంట్ స్మిత పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం పరిశీలన



పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్

కాసిపేట: మండలంలోని బుగ్గగూడెంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్ గురువారం పరిశీలించారు. గ్రామంలో అభివృద్ధి పనులు పరిశీలించి, బేస్‌మెట్ వరకు నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో నీటి సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ఇన్‌చార్జి డీఎల్‌పీవో షేక్ సబ్దర్ అలీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అచ్యుత్ సాయి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు'

చెన్నూర్: మతాలు, కులాల మధ్య రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తప్పవని సీఐ దేవేందర్ రావు హెచ్చరించారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వాట్సాప్ గ్రూప్‌ల్లో పోస్టు పెడితే అడ్మిన్‌దే పూర్తి బాధ్యత అన్నారు. వివాదస్పద పోస్టులు పెట్టే వారిని గ్రూప్ నుంచి తొలగించాలన్నారు. సమావేశంలో ఎస్సైలు సుబ్బారావు, వెంకటేశ్వర్‌రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ దేవేందర్‌రావు

క్రికెట్ విజేత ఆర్కే 7 జట్టు

శ్రీరాంపూర్: మే డేను పురస్కరించుకొని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పి. నరసయ్య స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆర్కే 7 గని జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆర్కే 7, ఆర్కే న్యూటెక్ జట్లు తలపడగా ఆర్కే 7 విజేతగా, రన్నర్‌గా ఆర్కే న్యూటెక్ నిలిచింది. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్‌లు బహుమతులు ప్రదానం చేశారు. క్రీడలతో స్నేహబంధం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ముస్కే సమ్మయ్య, రామడుగు లక్ష్మణ్, షేక్ బాజీ సైదా, మేకల దాసు, కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య, సకినాల నరసయ్య, మల్లెత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పది' మండల టాపర్లకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న అధికారులు

దండేపల్లి: పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో దండేపల్లి మండల టాపర్లుగా నిలిచిన మండలంలోని వెల్గనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మ్యాన అక్షయ, కొంతం శ్రీవైష్ణవి, దీక్షితలను గురువారం స్థానిక పాఠశాలలో మాజీ సర్పంచ్ బిళ్ళకూరి శంకరయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వజ్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూర్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన తాండూర్ మండల విద్యార్థులను అధికారులు ఘనంగా సన్మానించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శాలువా సత్కరించారు. మొదటి మూడు స్థానాలలో నిలిచిన పుష్పాల పూజిత, పెద్దింటి మల్లిఖార్జున్, సముద్రాల జస్వంత్‌లకు నగదు ప్రొత్సాహక బహుమతులు అధికారులు ప్రదానం చేశారు. పూజితకు సీఐ కుమారస్వామి రూ. 10 వేలు, మల్లిఖార్జున్‌కు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ రూ. 6 వేలు, జస్వంత్‌కు ఎంపీడీవో శ్రీనివాస్ రూ. 4 వేలు పంపిణీ చేసి ప్రసంశించారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌కుమార్, ఎంఈవో మల్లేశం, ఏవో సుష్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ప్రదీప్, డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: చెన్నూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చదివిన పోగుల హరిప్రియ 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. హరిప్రియను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది.